# హా సె ళ సంగీతం

**పి. గణపతి శాస్త్రి**

"మన మిరువురమే ఒకరయినా
మీ వేళ!
మన జంటవంటి దీ లోకంలో మరి
లేదు, చెలీ! లేనే లేదు, చెలీ!
మనలో, లోలో అరలు, తెరలు,
అరమరికలు లే వింక!
మురళి గీతిలో మోహనరాగంలా,
వకుళమాలలో మాయని తీయని
తావిలా,
మన మిరువురమే ఒకరయినా మీవేళ
ఎంత మధుర మీ వేళ! ఆహా!
ఎంత మధుర మీ వేళ!"

మా ఆయన విజయసారథి పాడుకుంటున్న ఆ యుగళగీతం వింటూంటే నా లోలోపలి అక్కసంతా ఒక్కసారిగా ఉప్పెనవలె బుసకొట్టింది! అయినా, అతి కష్టం మీద నిగ్రహించుకో గలిగాను.

మే మిద్దరము కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే నే నాయన పాటలు విని ఎంతో మురిసిపోయేదాన్ని. మా వారు మా కున్నంత ఆస్తిపాస్తులున్న వారు కారు. అయినా, ఆయన్నే తప్ప ఇంకెవరిని పెళ్ళి చేసుకో కూడదని మొండిపట్టు పట్టుకుని కూర్చున్నాను. నా మీది ప్రేమకొద్దీ మా వారుకూడా అలానే పంతం పట్టి ఎలాగయితేనేం నా కిచ్చిన మాట నెగ్గించుకున్నారు. ఇందుచేతనే వివాహం కావడానికి, మా చదువులయ్యాక ఇంచుమించుగా ఏడాది పట్టింది.

మా పెళ్ళి అయ్యాకే సినిమాలలో నేపథ్య గాయకులుగా కొంచెం మంచిపేరు సంపాదించుకున్నారు మా వారు. ఆ నాటి నాటికి క్రమక్రమంగా మా పరిస్థితి బాగా పచ్చబడింది. మే మిద్దరము మద్రాసులో కొత్త కాపరం ప్రారంభించిన తరవాత ఏ డెనిమిది నెలలు ఎంతో హాయిగా ఇట్టే గడిచిపోయాయి. అన్నీ బాగానే ఉన్నాయని ఎంతో సంబర పడిపోతున్నాను.

అంతలోనే నా గుండెలో పెద్ద రాయి పడింది. మరీ ఇటీవల ప్రేమించి పెళ్ళి చేసుకోవడ మంత బుద్ధతక్కువ పని ఇంకేదీ లేదనిపిస్తోంది. అందులోను అందచందాలున్న వారికోసం అర్రులు చాచడం పెద్ద పొరబాటే అని పశ్చాత్తాపం కలుగుతూంది. అనుమానం పెను భూతంలా గుండెలో గుచ్చుకుని కలుక్కు కలుక్కుమని పొడుస్తోంది.

మా ఆయన మొత్తం మీద రూపసి కిందే లెక్క. పసిమితో కలిసిన ఎర్రని ఛాయ. ఎప్పుడు కలకల నవ్వే గుండ్రని మెరిక కళ్ళు చిరునవ్వు చిందిస్తే చాలు. పొటుమరించిన ముక్కుని, చెక్కిళ్ళమీద చిన్న చిన్న మెరుపులు తిరుగుతాయి. కల కల నవ్వే గుండ్రని మెరిక కళ్ళు. కవంత పుష్టిగా, పొడుగ్గా, చాలా చలాకీగా ఉంటారు. ఆ పైన మంచి నేపథ్య గాయకులు. ఇంకేం కావాలి?

అయితే, నే నేం తక్కువ తినలేదు. నిజం చెప్పవలసివస్తే నేను మా వారి కన్న కొంత అందగత్తెనే. నాది తెలుపు పాలు ఎక్కువగా కలిసిన పసుపు పచ్చని శరీరచ్ఛాయ. సోగ కళ్ళు. అంతగా పొడగరిని కాను. పెళ్ళిలో మా ఇద్దరినీ చూసి బంధువులందరు అచ్చంగా చిలకా గోరింకల్లా ఉన్నారని ఆకాశానికెత్తేశారు. అయితేనేం? అనుమానం పెద్ద భూతంలా పట్టుకుని పీడిస్తూంటే ఎన్ని ఉంటే నేం?

ఆ మధ్యన మా ఆయన పాడుకుంటున్న డ్యూయెట్ రికార్డింగ్ జరిగింది. ఆ ముచ్చట అంతా కళ్ళారా చూడాలని పని కట్టుకుని స్టూడియోకి వెళ్ళాను. అప్పటి కింకా ఆ తతంగం ప్రారంభం కాలేదు. సన్నాహాలు జరుగుతున్నాయి. ఇంకొక నేపథ్య గాయకురాలు రాధారాణి, మా ఆయన కలిసి వేరే ఇంకొక చోట కూర్చుని పిచ్చాపాటీ మొదలుపెట్టారు.


ఆ సమయంలో ఆ ఇద్దరి ముఖాల లోను పరవళ్ళు తొక్కుతున్న కులాసాది తాపాలు, ఎకసక్కాలు, ఆ నవ్వులు గమనిస్తూంటే నే నింత ఉండబట్టలేక పోయాను. నిలువునా కాలి మసే అయి పోయాను. నిజానికి ఆ రాధారాణి అంతటి అందగత్తేం కాదు. అలాగని అనాకారి కాదు. చిక్కని చామనఛాయతో పరవా లేదులే అనిపిస్తుంది. అంతే.

కాని, ఆవిడ గొంతుమాత్రం మా వారి గొంతుకన్న చాలా తియ్యనిది. మురళి మోగుతున్నట్టున్న ఆ గంభీర గాత్రం వినగానే ఎరికయినా ఒళ్ళు ఝల్లుమంటుంది. అందుకనే కాబోలు, ఆయన ఆ రాధారాణి ముందు అంతా మైమరిచి పోతున్నారు.

రెండు, మూడు సార్లు రిహార్సల్స్ జరిగిన తరవాత మన 'మిరువురమే ఒక రయినా మీ వేళ!' అన్న ఆ డ్యూయెట్ రికార్డింగ్ జరిగింది. ఆ సమయంలో ఆ ఇద్దరు ఒక రొకరిని మించిపోవాలని ఎంతో హుషారుగా పాడి, అక్కడ గుమిగూడిన వారి నందరిని మెప్పించారు. అంతా అయిపోయాకధుమధుమలాడుతూ మా వారితోబాటు ఇంటికి తిరిగి వచ్చేశాను.

అప్పటినించి మా ఆయన ఎక్కడికి బయలుదేరినా నాలో అనుమానము, కళ్ళమ్మట నీళ్ళు అదేపనిగా పోటెత్తుతాయి. మా వారు ఇంటికి తిరిగి రావటం కొంచెం ఆలస్యమయితే వీధి గుమ్మంలో నిలబడి ఎదురుతెన్నులు చూస్తూండేదాన్ని. మరి కొంతసేపటికి కళ్ళతో నీళ్ళు నింపి మరి చూసే అనేది కాదు. ఆ సమయంలో ఆయన పాడిన యుగళగీతం ఇంకుమని గుండెలో మారు మోగుతుండేది. ఏమిటో! ఎక్కడ ఏ విధమయిన అరలు, తెరలు, అరమరికలు లేని అచ్చమయిన ఆత్మీయత ఈ ప్రపంచంలో ఎక్కడన్నా ఉంటుందా? అంతా వట్టి భ్రమ! అనుకుని ఉసూరుమని నిట్టూర్చేదాన్ని.

ఆ మరునాడు మా ఆయన బాగా ఆలస్యంచేసి అర్ధరాత్రి వేళ గుమ్మంలో



అన్నం పెట్టారు. వెంటనే నేను లోపలికి వెళ్ళి పరుపు మీద పడుకుని కుమిలి కుమిలి ఏడ్చాను. నా వెనకాలే ఆయన లోపలికి వచ్చి, పక్కమీద కూర్చుని నెమ్మది నెమ్మదిగా బుజ్జగించారు. అయినా, నేను ఆయన వేపు కన్నెత్తి చూడలేదు. మళ్ళీ మళ్ళీ బ్రతిమాలుకున్నారు.


"అప్పుడే వచ్చేశారేం? ఆ రాధా రాణితో ఎకసక్కాలాడుతూ కూర్చోలేక పోయారా?"

తటాలున లేచి కూర్చుని రుసరుస లాడుతూ అడిగాను. ఏ పాపము ఎరగ నన్నా రాయన. ఇటీవల ఆ రాధారాణి మాట తలపెట్టలే దన్నారు. తిరిగి ఓదారుస్తూ బ్రతిమాలుకున్నారు.

"చూడు, కమలం, ఈ ప్రపంచంలో అందరి తోను భాయీ భాయీలాగా ఉంటూ కాళ్ళు అరిగేటట్టు తిరగాలి. లేకపోతే పైకి రావడం చాలా కష్టం. పలుగురిని కొన్ని మంచి చేసుకుంటేనే తప్ప ఎవరూ మన మాట పట్టించుకోరు. తెలిసిందా? అనవసరంగా అనుమానం పెంచుకుని మనస్సు కష్టపెట్టుకోకు."


ఆనాడూ ఈనాడూ కొందరి చర్మ సౌందర్యం ఒక్కటే!






పియర్స్ - అసలైన గ్లిసరిన్ సబ్బు

పియర్స్ అందించే నాజూకుదనాన్ని మీ చర్మానికి సమకూర్చండి. సబ్బుల తయారీలో ఓ శతాబ్దపు అనుభవం స్ఫటికం వలె గల ఈ ప్రతి ఒక్క సబ్బులోనూ ఇమడ్చబడింది. పియర్స్ యొక్క సౌమ్యత, స్వచ్ఛత ఈ సబ్బు ద్వారా మీరు పొందవచ్చు.

**పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది**

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్—PS.56-140 TL

"ఏమిటండీ! ఏమిటీ సంబరం?" మళ్ళీ ఆశ్చర్యంగా అడిగాను.

'ముమ్మాటికీ నిజమే, కమలా. నువ్వే కావాలి ఏమి కోరి చెప్పి చూశావు గదా! ఇంతలోనే మరిచిపోయి ఇంకొకరి మాదిరి అమాయకంగా చెప్పకే అయన రంగా... 'మెరుపు' అన్నారు.

అంతలోనే మళ్ళీ అందుకున్నారు:

"ఇంకొక్క మాట చెప్పనా? ఇక్కడ్నుంచి నా తోటివాళ్ళూ ఎలాంటి ఆలోచన చెయ్యకుండా, వెంటనే నీతో చెప్పేస్తాను. ఇకపై నీతో ఎలాంటి అసూయా, అలోచనా, అయిపోయిన మరుక్షణం లోనే నా మనసు ఇస్తా ఇప్పట్నుంచి! ఉన్నది ఉన్నట్టు అంతా నీతో చెప్పేస్తాను. మనలో మన మింక రహస్యాలేవీ దాచుకోవద్దు. సరేనా!"

"ఏమండీ? ఉన్నది ఉన్నట్టు ప్రాణమున్నట్టు అంతా నాతో చెప్పేస్తారా? అయితే, ఆ ఏడుకొండలవాడి మీద ప్రమాణం చేసి నా మీద ఒట్టు పెట్టుకుని చెప్పండి."

ఎదురుగా గోడమీద ఉన్న వేంకటేశ్వర స్వామి పటం కేసి చూపించాను.

నా చేతి ఆ స్వామి మీద వున్న మూడవ భయమూ, భక్తీ నమ్మకం ఉన్నాయి. అందుకేనేమో ఆయన అట్టే గట్టిగా నవ్వేశారు. కొంచెంసేపు అట్టే చూస్తూండిపోయా రాయన.

"మాట్లాడరేం?"

మళ్ళీ గట్టిగా గద్దించాను. మరి ఆలోచించకుండా ఆయన అలాగే ఆ స్వామి మీద ప్రమాణం చేసి, నా మీద ఒట్టు పెట్టుకున్నారు. అప్పటికి నాకు మనసు కుదుట తిరిగింది. ఉత్సాహంగా నవ్వేశాను.

ఆ తర్వాత నా వాళ్ళ గురించి మరి ఆలోచించడమే మానేశాను. ఆయన కూడా నా దగ్గర్నించి ఏది దాచు కుంటారేమోనన్న భయంతో ఎప్పుడూ ఏ పనులున్నా ఆఫీసు అయిపోయిన వెంటనే ఇంటికి వచ్చేసేవారు. అంతే కాదు, తమ చేత వచ్చిన ఉత్తరాలన్నీ చదవమని నా చేతి కిచ్చేవారు. ఎక్కడయినా కొత్త ఫ్యాషను చీర చూసి ముచ్చటపడితే చాలు. అది ఎంత ఖరీదయిన చీరయినా కొని, ఇట్టే పట్టుకుని వచ్చి చేతి కందించేవారు. మేమిద్దరము కలిసి సినిమాలకి, షికార్లకి, బజారులకి బయల్దేరి ఊరంతా తిరిగే వాళ్ళము. ఎప్పుడు ఏ విషయమూ నా మనస్సు నొప్పించలే దాయన. అలాగ నాలుగయిదు నెలలెంతో సంతోషంగా గడిచిపోయాయి.



ఆ పైన ఒక నాటి సాయంకాలం వాన ప్రారంభమయింది. అంత ఎక్కువగా కొట్టి కురవలేదు. కాని, చిన్న చిన్న జల్లులలాగే ఆగకుండా పడుతున్నాయి. ఆకాశంలో నాలుగు మూలలా నల్లనల్లని మబ్బులు కమ్ముకున్నాయి.

మా ఆయన ఆ వానలోనే తొందరగా ఇంటికి చేరుకున్నారు. ఎంతో సంబర పడిపోయాను. భోజనా లయ్యాక రేడియోలో పాటలు వింటూండడం మా వారి కొక అలవాటు. కొత్త కొత్త బాణీ లేవయినా వస్తూంటే జాగ్రత్తగా వింటూంటా రాయన.

మే మిద్దరము ఒకే సోఫామీద పక్క పక్కగా కూర్చున్నాము. ఆ వేళ ఎవరో గాయని మీరాంబాయి గీతాలు కొన్ని ఎంతో భక్తి తన్మయత్వంతో ఆలాపిస్తూంది. ఎంతటి మధుర మయిన కంఠస్వర మది! పిటీలోన్చి, ఇంటి మీద సన్నటి సన్నటిగా పడుతున్న వాన చినుకుల సవ్వడి ఆ గేయాల కొంటికి మంద్రమంద్రమయిన తంబురా శ్రుతిలా వినిపిస్తూంది. మా ఆయన కన్నులరమోడ్చి, మధ్య మధ్యన మునివేళ్ళతో సోఫామీద తాళం వేస్తూ ఆ గీతాలన్ని వింటున్నారు. అంతలోనే ఆ గాయని ఇంకొక మీరా గీతిక అందుకుంది.

''హరిగుణ గావతనాచూంగే,

మై తో ప్రభు బిన గావతనాచూంగే

మీరాకే ప్రభు గిరిధర నాదర—''

అలాగ మనోహరంగా సాగిపోయింది ఆ పాట. అది వింటూంటే మా వారి కళ్ళలో నీరు నిండి, చెక్కిళ్ళ మీద ధార కట్టి ప్రవహించింది. ఆ పైన ఆ పాట వినలేక తటాలున రేడియో ఆపేశారు. అయినా, ఆయన చెంపల మీద కన్నీ రలాగే ధార కట్టి ప్రవహించింది. కళ్ళు రెండు మూసుకున్నా రాయన.

''ఎందుకండీ, అంతలోనే అలా గయి పోయారు?'' బాగా దగ్గరగా జరిగి అడిగాను.

''ఏమీ లేదు'' అన్నా రాయన కన్నీరు తుడుచుకుంటూ, ముక్తసరిగా. అదంతా గమనించిన నాలో అనుమానం బయలుదేరింది.

''నా దగ్గర నిజం చెప్పకుండా దాచేస్తున్నారా? అబద్ధా లాడుతున్నారా?'' తిరిగి తిరిగి అదే ధోరణిలో అడిగాను. అయినా, బదులు చెప్పలే దాయన.

''ఆ వేళ, స్వామి మీద ప్రమాణం చేసి, ఇంక రహస్యాలేవీ దాచనని ఒట్టు పెట్టుకున్నారు గదా! అప్పుడే మరిచి పోయారా?''

ఆ నాటి మాట మళ్ళీ గట్టిగా జ్ఞాపకం చేశాను. ఇక చెప్పక తప్ప దన్నట్టు అందుకున్నారు.

''నే మనస్సు నొచ్చుకుంటావేమో అని భయపడుతున్నాను, కమలా. అంతే.''

''మరేం భయం లేదు లెండి. నే నేమీ అనుకోను లెండి. అయినా, మన మధ్య ఈ అరమరిక లెందుకు, చెప్పండి?'' ఎంతో గోముగా అడిగాను. ఆయన మొదలు పెట్టారు. ఇదంతా కాలేజీలో మా కిద్దరికి పరిచయం కాక మునుపే జరిగింది. సంగ్రహంగా ఆ కథ ఇది:

'మా వారి ఇంటి పొరుగునే లలిత అని ఒక అమ్మాయి ఉండేది. ఆమె తల్లి తండ్రు లంతగా కలిగిన వాళ్ళు కారు. అందుచేత స్కూల్ ఫైనల్ తోనే చదువు సంధ్య లాగిపోయాయి. లలిత నల్లగా ఉన్నా, సళాకులాగున్నా చక్కని కను ముక్కు తీరున్న ముఖం. శాస్త్రీయ సంగీతం నేర్చుకుని కష్టపడి పై మెట్టు దాకా వచ్చింది. రెండు, మూడు చిన్న చిన్న ప్రచురణలు కూడా చేసింది. ఆ లలితకి మీరా గేయాలన్నా, మా వారి పాటలన్నా ప్రాణం.

ఆ పైన ఆ ఇద్దరు ఒకరి నొకరు ప్రేమించుకుని పెళ్ళి చేసుకోవాలనుకుని ఎంతయినా విలవిల్లాడిపోయారు. కాని, చిన్నతనంలో అనుకున్న వన్ని అందరికి అందుబాటులో ఉన్నట్టు కలిసివస్తాయా? లలిత తల్లిదండ్రులు చాలా సామాన్య సంసారు లయినా, తమ సంప్రదాయా లంటే చెవి కోసుకుంటారు. కనక కులాల బెడద ఒక పెద్ద అడ్డుగోడలా నిలబడింది. ఆ పైన మా ఆయన తల్లిదండ్రులు గాని, ఆ లలిత తల్లిదండ్రులుగాని ఆ వివాహానికి అంగీకరిస్తే కదా! అక్కడితో కనుమాపు మేరలో కనిపించలేదు!'

ఆయన చెబుతున్న అదంతా వింటూంటే నా గుండె తరుక్కుపోయి మండింది. మరి భరించలేకపోయాను.

''అయితే, ఆ లలిత ఇప్పుడు ఎక్కడ ఉంది? ఇక్కడే మద్రాసులోనే ఉందా?'' పెరుగుతున్న అనుమానంతో ఎంతో కంగారుగా అడిగాను.

''అదంతా ఉన్నది ఉన్నట్టుగా, పూస గుచ్చినట్టుగా చెబుతున్నాను గా! విను మరి!''

తిరిగి మొదలెట్టా రాయన. అది ఇది:

'ఆ పైన ఆ లలిత మా వారికోసం బెంగపెట్టుకుని భరించరాని దిగులుతో కుంగి కృశించింది. ఆ తరవాత టైఫాయిడ్ జ్వరంతో మంచాన పడింది. అది ఒక పట్టాన తగ్గలేదు. ఆ పైన ఇంటిదగ్గర సరిగా వైద్యం సాగదని చెప్పి, ఆస్పత్రిలో చేర్పించవలసిందని ఎవరో ఇచ్చిన సలహాను అలాగ చేశారు. కాని, ఆ రోగం మరి తగ్గుముఖం పట్టలేదు. తీసుకుని తీసుకుని సంధిలో ''విఠ్ఠల! విఠ్ఠల!'' అని మా వారినే తలుచుకుని తలుచుకుని అలాగే ప్రాణం విడిచింది లలిత. ''హరిగుణ గావతనా చూంగే!'' అన్న ఆమె గీతిక లలిత ఎంతో ఆప్యాయంగా, దిగులుతో అప్పుడప్పుడు పాడుకునేదట. ఈ వేళ రేడియోలో ఆ పాట వినగానే మా వారికి అది అంతా ఒక్కసారిగా జ్ఞాపకం వచ్చింది.

ఆ తరవాత ఎంతగా ప్రయత్నించినా వారి నోట మాట పెగలలేదు. అలా కళ్ళుమూసుకుని సోఫామీద ఒరిగిపోయా రాయన. తిరిగి కన్నీరు మున్నీరే అయింది. మా ఆయన వట్టి బేలమనిషి కాదు. చాలా గుండె దిటవున్న వ్యక్తి. అటువంటి వారు ఒక్కసారిగా అలాగ సోఫామీద వాలిపోతే నా కాయన మీద ఎంతో జాలివేసింది. లోలోపలి ఈర్ష్య, అనుమానము, అసూయ అన్నీ ఆ క్షణంలో పూర్తిగా హరించుకుపోయాయి. 'నవ్వుతూ పేలుతూండే కొంతమంది గుండెల్లో ఎంతెంతటి లోతయిన ఆఘాతా లుంటాయి!' అనుకున్నాను.

అంతేకాదు, ఆయన ఆ విధంగా తన తీరని వేదన అంతా నా ముందు వెళ్ళబోసుకుని, గుండెబరువంతా దించివేసుకున్నారని కూడా స్ఫురించింది. నా కన్ను లెందుకో మూతలు పెద్దవారు మూసారు. అయినా ఆ సమయంలో మూతేళ్ళయినా సంగతి మనువాలాగే కనిపించాయి, నా కళ్ళలో నీళ్ళు నిండాయి. ఆ పాత కథ అంతా పూర్తిగా మరచిపోవలసిందని మాటిమాటికి ప్రాధేయపడ్డాను. గుండె కద్దుకుని, ముంగురులు సవరించి ముద్దు పెట్టుకుని అనేక విధాల ఓదార్చాను.

మరికొంతసేపటికి కొంచెం తేరుకున్నా రాయన. ఆ క్షణం నించి అరలు, తెరలు లేని అన్యోన్యత, ఆత్మీయత మాలో స్థిరపడి క్రమక్రమంగా బలపడ్డాయి.

ఇది తలుచుకుని తలుచుకుని నేను ఎంతో అదృష్టవంతురాలినని ఉప్పొంగిపోతూంటాను. 'మన మిరువురమే ఒకరయినా మా వేళ!'' అని అంతర్యంలో పాడుకుంటూ పరవశించిపోతూంటాను.

మా దాంపత్యజీవితాని కంతటికి మా ఆత్మీయత ఒక అపూర్వమయిన నేపథ్య సంగీతంలా నిత్యము ఈ నాటికి మారుమోగుతూనే ఉంది. ★

